
ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములన్నీ ఆ పార్టీ నేతల జేబుల్లోకే..
- సుజాతనగర్ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా
- బీఆర్ఎస్‌ను గెలిపించాలి: కోనేరు చిన్ని, ఎడవల్లి కృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ కొత్తగూడెం టౌన్, నవంబర్ 15: రాష్ట్రమంతటా బీఆర్ఎస్ గాలే వీస్తున్నదని, వచ్చేది ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. టూరిస్టులు వస్తూ పోతూ ఉంటారని, వారి వల్ల అభివృద్ధి ఏమీ జరగదని తేల్చిచెప్పారు. కేవలం బీఆర్ఎస్ వల్లే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. సుజాతనగర్ మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గరీబ్‌పేట సెంటర్, ఎస్సీ కాలనీ, లక్ష్మీపురం తండా, నిమ్మలగూడెం, పాత నిమ్మలగూడెం, కోమటిపల్లి, సీతంపేట బంజర, సీతంపేట, రాంజీతండా, రెడ్డిపాలెం, చింతల్‌తండా, మర్రితండా, హరిజన తండా, మాలబంజర గ్రామాల్లో రోడ్‌షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీల వల్ల ఉపయోగమేమీ లేదని, ఆ స్కీముల ఫలాలన్నీ ఆ పార్టీ నేతల జేబుల్లోకే వెళ్తాయని విమర్శించారు. మాయమాటలు చెప్పి మభ్యపెట్టాలని ఆ పార్టీ నేతలు చూస్తున్నారని, అయినా విజ్ఞులైన ఇక్కడి ప్రజలు ఆ పార్టీ నేతల మాటలు నమ్మరని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని తాను ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు కోనేరు చిన్ని మాట్లాడుతూ.. అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ వైపే దేశమంతా చూస్తోందని అన్నారు. అందుకని ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి వనమాను గెలిపించాలని కోరారు. మరో బీఆర్ఎస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు విజయలక్ష్మి, రాంబాబు, మండే వీరహనుమంతురావు, బత్తుల వీరయ్య, జేవీఎస్ చౌదరి, సంపు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వనమా రోడ్‌షో ముందు భాగాన ప్రజలు, శ్రేణులు

# బీఆర్ఎస్ గెలిస్తేనే ఏజెన్సీ అభివృద్ధి..

- రైతు సంక్షేమానికి చేయూతనిచ్చింది సీఎం కేసీఆర్ మాత్రమే..
- వెంకటాపురం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

వెంకటాపురం (నూగూరు) నవంబర్ 15: బీఆర్ఎస్ గెలిస్తేనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తేల్చిచెప్పారు. రైతు సంక్షేమానికి చేయూతనిచ్చింది కూడా సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. కమ్మరిగుడెం, బెస్తగుడెం, దానార్యాయిపేట, సూడిబాక, మరికాల, వెంకటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో దుకాణాల వద్ద జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ అభివృద్ధిని బీఆర్ఎస్ వెచ్చించినన్ని నిధులు గతంలో ఏ ప్రభుత్వమూ వెచ్చించలేదని అన్నారు. అందుకని ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ గెలిపించాలని, భద్రాచలం నియోజకవర్గంలో తనకు అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. అనంతరం పలు పార్టీలకు చెందిన వారు వెంకట్రావు సమక్షంలో బీఆర్ఎస్ చేరగా.. వారందరికీ ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గంపా రాంబాబు, గూడవర్తి నర్సింహమూర్తి, చెరుకూరి సతీశ్, చిడెం రవికుమార్, పిల్లారసెట్టి మురళి, వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీనువాస్, అచ్చా నాగేశ్వరావు, జాగర శాంతమూర్తి, శివాజీయాదవ్, పెనుమచ్చ మాధురి, జజ్జరి నారాయణమ్మ, జక్కుల సమ్మయ్య, గడ్డం వివేక్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వేరే పార్టీల అవసరం లేదు..

- ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ ఇంటి ముందు కనిపిస్తూనే ఉంది..
- అందుకే బీఆర్ఎస్‌ను గెలిపించండి.. మరింత అభివృద్ధికి చోటివ్వండి..
- మార్కెట్‌ను గుర్రాలపాడుకు తరలించేందుకు ప్రయత్నించిందే 'తుమ్మల'
- పెద్ద మార్కెట్ ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 15: ఖమ్మం ప్రజలకు కంటి ముందు బీఆర్ఎస్ అభ్యర్థి, ఇంటి ముందు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పిస్తుండగా వేరే పార్టీల అవసరం లేనేలేదని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే పార్టీలకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని, మరింత అభివృద్ధికి చోటివ్వాలని కోరారు. ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించిన ఆయన.. మామిళ్లగూడెం పెద్ద కూరగాయల మార్కెట్ యార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూరగాయల వ్యాపారులను, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిని కాంక్షించే పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. కానీ దోచుకొని దాచుకునే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. అసలు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఇక్కడి నుంచి గుర్రాలపాడుకు తరలిచేందుకు కుట్ర చేసిందే తుమ్మల నాగేశ్వరరావు అని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు అదే తుమ్మల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు. ఎన్నికలు వచ్చే సరికి మళ్లీ ఖమ్మం వచ్చి అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే పెద్ద మార్కెట్‌ను తాము ఇక్కడి నుంచి తరలిస్తామంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. వారు వారి రాజకీయ లబ్ధికోసం తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన మార్కెట్ ఇక్కడి నుంచి మరెక్కడికీ వెళ్లదని స్పష్టంచేశారు. ఇంకా కొత్తవి వస్తాయని తేల్చిచెప్పారు. మార్కెట్ స్థానంలో ఆర్టీసీ డిపోను పెడతారంటూ వస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలెవరూ నమ్మవద్దని సూచించారు. ఎలాగైనా గెలవాలన్న స్వార్థంతోనే కాంగ్రెస్ నేతలు ఇలాంటి ప్రచారం చేస్తున్నారని అన్నారు. అలాగే, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. రాత్రి వేళల్లో బీఆర్ఎస్ నాయకులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని అన్నారు. మీరు వ్యాపారాలు ఎలా చేస్తారో చూస్తామంటూ బెదిరింపులకు దిగడం చూస్తుంటే వారు వారి ఓటమిని ముందే చూసినట్లు అనిపిస్తోందని అన్నారు. ప్రజలకు వారు ఏం చేశారో వివరించి గెలవాలి తప్ప బెదిరించి గెలవలేరని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు దోరేపల్లి శ్వేత, రాపర్తి శరత్, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్ పాల్గొన్నారు.


ఖమ్మం పెద్ద మార్కెట్‌లో రైతును ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి అజయ్‌కుమార్

# కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం

- కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీ హామీలను ప్రజలు నమ్మరు
- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు
- పినపాక మండల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాంతారావు

పినపాక , నవంబర్ 15: రాష్ట్రంలో మళ్లీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావు స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఇస్తున్న మోసపూరత గ్యారెంటీ హామీలను ప్రజలెవరూ నమ్మరని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడినైన తాను ప్రజలకు సేవ చేసేందుకే తన వృత్తిని వీడి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజలు ఇప్పటికే ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారికి ఎన్నో సేవలందించానని అన్నారు. ఇక్కడి ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే వారి అంచనాలకు మించి అభివృద్ధి చేస్తానని అన్నారు. పినపాక మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. దుగినేపల్లి, రెడ్డిగూడెం, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ, లంబాడీతండా, పెరిక గుంపు ఏరియాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత రెడ్డిగూడెంలో సమ్మక్క-సారక్క అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కొత్త మ్యానిఫెస్టో ప్రకారం మరిన్ని పథకాలు అమలవుతాయని అన్నారు. ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనకు అధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

ప్రచారంలో భాగంగా మల్లారంలో పలు పార్టీలకు చెందిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించార. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి గాంధీ, దాట్ల సుభద్రా వాసుబాబు, పగడాల సతీశ్‌రెడ్డి, భద్రయ్య, వర్మ, భవానీ శంకర్, కొండేరు రాము, కామేశ్వరరావు, సమ్మయ్య, బొలిశెట్టి నర్సింహారావు, కటకం గణేశ్, బూర సురేశ్, బత్తుల నంద తదితరులు పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ కాంతారావు

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయండి..

- ఇల్లెందులో గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్

ఇల్లెందు, నవంబర్ 15: తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఇంటి ముందు జరిగిన అభివృద్ధి, ఇంట్లో సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ అన్నారు. బుధవారం పట్టణంలోని 12, 13, 14, 15, 16 వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో దశాబ్దాలుగా పేరుకపోయిన అనేక సమస్యలను సీఎం సహాయ సహకారాలతో పరిష్కరించానన్నారు. వందల కోట్ల రూపాయలతో పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దామన్నారు. ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఇల్లెందులో మొట్టమొదటిసారి గులాబీ జెండా ఎగరేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.

**20 వేల మెజార్టీ ఇద్దాం: మడత**

హరిప్రియను 20 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నేత మడతా వెంకట్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నాయకత్వంలో హరిప్రియ గెలవబోతున్నారని స్పష్టం చేశారు.

**హరిప్రియ గెలుపుతోనే భవిష్యత్..**

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కామేపల్లి జడ్పీటీసీ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, జడ్పీటీసీ ప్రవీణకుమార్‌ను బుధవారం ఎమ్మెల్యే హరిప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. లంబాడీలకు రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, రంగనాథ్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజేశ్, మహేందర్, రవి, ప్రవీణ్, కిరణ్, రమేష్, వీరస్వామి, రవిశంకర్, రాజు, రమేశ్, శివకుమార్, శ్రీను, మునాఫ్, నవాబ్, ధనలక్ష్మి, నాగేశ్వరరావు, బిందు, సుజాత, రజిత, పద్మ, అనిత, ఆజాం, శారద, మాధవి తదితరులు పాల్గొన్నారు.


మ్యానిఫెస్టోను చూపుతూ ప్రచారం చేస్తున్న హరిప్రియానాయక్